జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | శనివారం 8 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 186 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.24 చంద్రోదయం: 1.46 । చంద్రాస్తమయం: 2.20 తిథి: బహుళ దశమి ఉ. 11.13 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: రోహిణి మ. 3.18 వరకు, తదుపరి మృగశిర యోగం: ధృవం ఉ. 8.23 వరకు, తదుపరి వ్యాఘాతం తె. 5.20 వరకు, తదుపరి హర్షణం కరణం: భద్ర ఉ. 11.13 వరకు, తదుపరి బవ రా. 10.00 వరకు, తదుపరి బాలువ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# విద్యే మహాదానం



## క్యాసంపల్లి తండా విద్యార్థులకు ఉచితంగా 460 వర్క్‌బుక్స్, డ్రాయింగ్ నోట్స్ పంపిణీ

### స్థానిక దాత భూక్య రాజు ఆర్థిక సహకారం

### గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా విద్యా సామగ్రి పంపిణీ

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సమాజంలోని దాతలు ముందుకు రావడం అభినందనీయమని మరోసారి క్యాసంపల్లి తండా గ్రామం నిరూపించింది. కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజల మధ్య ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక దాత భూక్య రాజు ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన ఇంగ్లీష్, తెలుగు వర్క్‌బుక్స్, డ్రాయింగ్ నోట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

## ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనకు

# పోలీస్ శాఖ చర్యలు

- సి సి టి ఎన్ ఎస్ లో ప్రతి పిటిషన్ నమోదు..
- ఫిర్యాదుదారులకు వెంటనే రశీదు అందజేత
- రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ..
- ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచన




## కార్యాచరణ ఆధారిత బోధనతో

# చిన్నారుల సమగ్ర వికాసం సాధ్యం

- జిల్లా స్థాయి ప్రీ-ప్రైమరీ నాలుగో రోజు శిక్షణను సందర్శించిన సదాశివనగర్ ఎంఈవో యోసెఫ్
- డీఆర్‌పీల సేవలను అభినందించి సన్మానం
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ




# బోనాల పండగ ఉత్సవాలు

## -- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)

ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన బోనాల పండుగ మరియు కోటగిరి మండల కేంద్రంలో జరిగిన ఊర పండుగ ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ఈ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**ఎడపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు, రక్తదాన శిబిరం, పండ్ల పంపిణీ, మొక్కలు నాటడం, అన్నదాన కార్యక్రమాలను చేపట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పులి శ్రీనివాస్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడపల్లిలోని భవిత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఏఆర్పీ గ్రామ సర్పంచ్ వినోద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రాజా గౌడ్, సర్పంచులు పరిగే సాయిలు, సత్యం, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అమనుల్లా, రాజా గౌడ్, సంజీవ్, ఏజాస్, తాహెర్, శేఖర్ రెడ్డి, నాంపల్లి, నర్సింలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పులి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నల్లవెల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**ఇందల్వాయి, ఆగస్టు 07,( ప్రజా జ్యోతి ):** నల్లవెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత గారు, గ్రామ సర్పంచ్ కన్నె రాజేందర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పి. అశోక్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ విలేజ్ రెవెన్యూ అధికారి ( వీఆర్వో ) లింబాద్రి హెల్త్ డిపార్ట్‌మెంట్ ఏఎన్ఎం విజయ ఐకేపీ ) అధ్యక్షురాలు రజిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష అని, పుట్టిన గంటలోనే ముర్రుపాలు పట్టించడం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు గర్భిణులు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలి



**ముప్కాల్, ( ప్రజాజోతి ),ఆగస్టు 7** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యూఎస్ పి సి ) ర పిలుపు మేరకు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన దశలవారీ పోరాట కార్యక్రమాల్లో భాగంగా ముప్కాల్ మండలంలో రెంజర్ల, కొత్తపల్లి పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘా ల పోరాట కమిటీ నాయకులు రఘు, గంగాధర్, ప్రసాద్ దేవసాయం మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీని ప్రకటించాలని, ఆరు డీఏ బకాయిలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, డీఎస్సీ--2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్‌ను అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, టెట్ రాసే వారికి సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలని గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కేంద్రం చర్యలు తీసుకోవాలి

గుమ్ముల గంగాధర్.




**ఎడపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కోరుతూ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎడపల్లి మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, పుట్టి నడిపి నాగన్న మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించడం, రైతుల రుణ విమోచన చట్టాన్ని అమలు చేయడం, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవడం, పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా సంస్కరించాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టం, అడవి హక్కుల చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని, రైతులు తీసుకున్న రూ.2 లక్షల వరకు రుణాలను ఒకేసారి పూర్తిగా మాఫీ చేయాలని, అన్ని పంటలకు వడ్డీ లేని పంట రుణాలు, సమగ్ర పంట బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ.600 కూలి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, బోధన్, సారంగాపూర్ చక్కెర కర్మాగారాలకు తగిన బడ్జెట్ కేటాయించి పునరుద్ధరించడం ద్వారా చెరుకు సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాశా రవి, సిపతి మల్లేష్, సుదర్శన్, సిద్ధ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## లైన్మన్ ను తక్షణమే బదిలీ చేయాలి: గ్రామ ప్రజాప్రతినిధులు, విడిసి సభ్యుల డిమాండ్



**ఇందల్వాయి, ఆగస్టు 07,( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న లైన్మన్ ను తక్షణమే బదిలీ చేయాలని కోరుతూ గ్రామ ప్రజాప్రతినిధులు, విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు ట్రాన్స్‌కో ఏడీ, ఏఈలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులకు, ఆయా గ్రామాల ప్రజలకు సరైన సమయంలో విద్యుత్ సరఫరా అందించడంలో సదరు లైన్మన్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే ఆయనను బదిలీ చేసి, నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, విడిసి అధ్యక్షుడు రియాజ్, ఉపాధ్యక్షుడు బాగిర్తి నారాయణ,సభ్యులు తేలు రాములు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో బోనాల సందడి.





**బోధన్ ఆర్ సి ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నవీపేట మండలం రాంపూర్ లక్ష్మీకిసాన్ ఫారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లులు, అంగన్వాడీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ చిన్నారికి సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ చేతుల మీదుగా అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారితో కలిసి సందడి చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా "తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, బిడ్డకు బంగారు భవిష్యత్తు" అనే సందేశంతో తల్లుల్లో అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు, సమతుల్య పౌష్టికాహారం ఎంతో అవసరమని నిర్వాహకులు వివరించారు.

## దేవక్క పేట గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఆగస్టు 7** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. జన్మించిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి మానసిక శరీరిక ఎదుగుదలకు తోడ్పడుతుందని తల్లిపాలు ఎంతో అవసరమని సులువుగా జీర్ణము అవుతుందని తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్లు రావని తల్లులు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలు ఎదుగుదల పెరుగుతుందని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో, జ్ఞానేశ్వరి సూపర్వైజర్లు, విజయ రాణి అంగన్‌వాడీ టీచర్లు సుశీల రజిత కరుణ సరిత శ్రావణి అనూష కనక , ఆయాలు, ఆశా కార్యకర్తలు గ్రామ సర్పంచ్ పూజ అజయ్ గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. తల్లిపాల ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించి,

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు.



**ముప్కాల్, ( ప్రజాజోతి ) ఆగస్టు 7** శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఈరోజు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ దుస్తులతో పండుగ వేడుకలను నిర్వహించారు. బోనాల పండుగ యొక్క విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యత, పండుగకు సంబంధించిన సంప్రదాయాలు, ఆచారాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం, విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు,బోనాలను పోచమ్మకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల ప్రిన్సిపల్ దయానంద్ , ఇన్‌చార్జ్ మానస మేడం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతను వివరించి, సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు.

## కోటగిరి మండల కేంద్రంలో ఘనంగా ఊర





**పండగ. కోటగిరి, ఆగస్టు 7, ప్రజా జ్యోతి :** కోటగిరి మండల కేంద్రంలో ఊరడమ్మ పండగను శుక్రవారం రోజు గ్రామస్తులందరూ కలిసి ఘనంగా వుర పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వారం రోజుల పాటు ముడుపులు వేసి బోడుపులను తీసివేసి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ జంటకు 250 రూపాయలు చొప్పున ఆయా కులస్తులు జమ చేయడం జరిగింది. ఈ తొమ్మిది రోజులపాటు గ్రామస్తులందరూ పండగలో నిమగ్నమై గ్రామ దేవతలకు అవసరమైన సామాగ్రిని తెచ్చి కొత్త కర్రలతో వడ్ల కమ్మరి వారితో గ్రామదేవతలను తయారు చేయించి గురువారం రాత్రి వాటిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి వాటికి మంచి అలంకరించి ఆయా దేవస్థానంలో వాటిని పెట్టి వేయడం జరిగింది . రాత్రి మొత్తం పోతరాజు వేషంతో వివిధ రకాల నృత్యాలతో రాత్రంతా జాగారం చేస్తూ పాటలు పాడుతూ అమ్మవారి గుడి ప్రాణంగా నిర్వహించారు గ్రామంలో ఉన్న ఆయా కులస్తులు పెద్ద మనుషులు అందరూ కలిసి మేకలను బల్లి దానం చేశారు. ఫలితాలు అని చేసి ఆయా కుల సంఘాలకు పంపిణీ చేశారు. ఈ ఊర పండగను ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుపుతామని గ్రామ పెద్దలు తెలిపారు ఈ సంవత్సరం అన్నవారు కారణాల వల్ల సంవత్సరం పాటు లేటు జరిగిందన్నారు దీనివల్ల వర్షాలు కుర్రకపోవడంతో నిర్ణయం తీసుకోవడం జరిగిందని కుల పెద్దలతో తెలిపారు. శుక్రవారం రోజు నిర్వహించిన పండగలు బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సాయి ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ దసరా బాలరాజ్, బిజెపి నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ. టిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ మాజీ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్. ఊర పండగకు వచ్చిన ప్రతి ఒక్క నాయకులకు శాలువాతో పూలదండతో ఘనంగా సన్మానించారు. శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన అడిగి త

# రాణాకలాన్‌లో ఊర పండగకు శ్రీకారం.

**ముదుపులతో ఐదు రోజుల ఉత్సవాలకు ఆరంభం.**





**ఎడపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే ఊర పండగ ఉత్సవాలకు శుక్రవారం గ్రామ పెద్దలు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో తొలి ఘట్టంగా ముదుపులు వేసి గ్రామదేవతల పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆచారాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ఊర పండగ ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆనవాయితీ ప్రకారం నిర్వహించే ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తొలి రోజు ముదుపులు వేయడంతో పాటు గ్రామదేవతలకు కొత్త విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకుల సురేష్, గుండా శ్రీనివాస్, గెంటే శ్రీనివాస్, సలహాదారులు పాల్ద రాజారెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బయ్య, బిళ్ల అనీల్ రెడ్డి, సూర కిరణ్, ఇస్సపల్లి గంగారాం (లడ్డు), సాకలి సంతు, సంతోష్ రెడ్డి, కమలాకర్, భానుచందర్, మధు గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లయన్స్ క్లబ్‌లో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 7..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ హాల్ లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్. తూమ్ పద్మ శరత్ రెడ్డి , సిడిపిఓ నందిని వైద్య,డిప్యూటీ డి ఎం ఒ ఎచ్ ఒ విద్య మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించాలని , అమృత బిందువుగా ఇవ్వడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అదనంగా నీరు లేదా ఇతర ఆహారం అవసరం లేదని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచి, అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, తల్లి–శిశువు మధ్య భావోద్వేగ బంధం మరింత బలపడుతుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైలు భరో, రాస్తారోఖో కార్యక్రమాలను జయప్రదం చేయండి..



**ప్రజా జ్యోతి బోధ న్ ఆగస్టు 7.** శుక్రవారం నాడు బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ కు ఎదురుగా గల బోధన్ తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో వామపక్ష పార్టీల అనుబంధ కార్మికా,ప్రజా సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో అట్టి సంఘాల నాయకులు బి.మల్లేష్, జే. శంకర్ గౌడ్, పి వరదయ్యలు మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీన క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశవ్యాప్తంగా తలపెట్టిన జైల్ భరో రాస్తారోకో కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని దాంట్లో భాగంగా ఆరోజు బోధన్ పట్టణంలో అధిక సంఖ్యలో కార్మికులు ప్రజలు రైతాంగము పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా దేశంతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, దేశంలోని కార్మిక వర్గానికి నష్టం చేసేటటువంటి నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు జీవించటానికి సరిపడా వేతనాలు ఇవ్వాలని, స్కీం వర్కర్లకు, అవుట్ సోర్సింగ్/ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని, భవన నిర్మాణ, హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, రైతాంగం పండించిన పంటలకు 50 శాతం కలిపి మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు 700 రూపాయలు కూలి ఇవ్వాలని, విత్తన బిల్లు ఆహార భద్రత బిల్లు సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని రాజీనామాలు చేసిన ఈపీఎఫ్ కార్మికులకు ఇచ్చే పెన్షన్ నెలకు పదివేల రూపాయలు చెల్లించాలంటూ తదితర డిమాండ్ల సాధనకై పదో తేదీన జరిగే చలో జైలు బరో కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్ రమేష్, టి యు సి ఐ నాయకులు చాందు, దయాల్ సింగ్, ఎం సి పి ఐ యు నాయకులు మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జరిగే జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్..



**ప్రజా జ్యోతి బోధన్. ఆగస్టు 7.** బోధన్ పట్టణంలో జైలు బరో అనే కార్యక్రమాన్ని ఆగస్టు 10. సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఈ సందర్భంగా పలు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల రైతాంగం పట్ల మరియు వ్యవసాయ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేని విధంగా వ్యవహరిస్తుందని అన్నారు వీరి అభివృద్ధి కోసం ఎటువంటి చర్యలు 12 సంవత్సరాలు కాలంలో తీసుకోలేదని విమర్శించారు. దేశభక్తులమని చెప్పుకోవడం తప్ప దేశ ప్రజలకు వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత సౌకర్యాలు లేవని విమర్శించారు దేశానికి తిండి పెట్టే రైతన్న ఈరోజు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నాడని అన్నారు అలాగే పురుగు మందులు సేద్యపుమందు విపరీతమైన రేట్లకు పెంచబడ్డాయని విమర్శించారు వేరే అభివృద్ధికి ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు అలాగే ఈరోజు వ్యవసాయ కార్మికులు పనులు లేక అలమటిస్తున్నారని అన్నారు ఇటువంటి సందర్భంలో దేశ ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా దేశ సంపాదన అంబానీ ఆదానీలకు కట్టబెడుతుంద ని విమర్శించారు నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని దోచి వారికి పెడుతున్నది అని అన్నారు. దేశంలో చదువుకున్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లేదని అన్నారు బొగ్గు గనులను బ్యాంకులను రైల్వేదను ఎల్ఐసి రక్షణ రంగం మొదలగు వాటిని తమ తాబేదారులకు దోచిపెట్టడమేనా దేశభక్తి అంటే అని ప్రశ్నించారు కాబట్టి ఈ నెల 10వ తేదీ సోమవారం రోజున జైలు బారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ప్రధానంగా దేశంలో కష్టపడి పనిచేసే కార్మిక వర్గం వ్యవసాయ కార్మిక వర్గం రైతన్నలను ఆదుకోవాలని వారికి న్యాయం చేయాలని ఈ పోరాటం జరుగుతుందని అన్నారు కాబట్టి ఈ పోరాటంలో అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు, ఆశా వర్కర్లు ,గ్రామ పంచాయతీ వర్కర్లు ,మున్సిపల్ కార్మికులు ,మధ్యాహ్నం భోజన కార్మికులు, అటోవర్కర్లు, హమాలీలు, హాస్పటల్ వర్కర్లు, ఎల్ఐసి ఏజెంట్లు, ఐకెపి వర్కర్ లు, ప్రైవేట్ స్కూల్ టీచర్లు, షాపు వర్కర్లు ,భవన నిర్మాణ కార్మికులు ,వాచ్మెన్ లో ,మొదలగు అన్ని రంగాల కార్మికులు ఈ జైల్ బరో కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జంగం గంగాధర్, సిఐటియు నాయకులు గోవింద్ సాగర్, రైతు సంఘం నాయకులు పత్రి ఎల్లయ్య ,మరియు కాడి సాయిలు ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పోశెట్టి,మొదలగువారు పాల్గొన్నారు.

# ఇస్కాన్‌కు కేటాయించిన నాలుగు ఎకరాల భూమిలో రీ-సర్వే. బోధన్ ఆర్డీవో ఎం విజయ కుమారి..



**ప్రజా జ్యోతి బోధన్, ఆగస్టు 7.** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఇస్కాన్‌కు కేటాయించిన నాలుగు ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “రీ–సర్వే” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రీ–సర్వే నిర్వహించారు. బోధన్ మండలంలోని నర్సాపూర్ శివారులోని సర్వే నంబర్ 881, విస్తీర్ణం ఎకరాలు 4.00 గుంటలు ఉన్న భూమిలో బోధన్ ఆర్డీవో శ్రీ ఎం. విజయకుమారి ఆధ్వర్యంలో రీ–సర్వే చేపట్టారు. భూమి హద్దులను పరిశీలించి, సర్వే ప్రక్రియను అధికారులు క్షుణ్ణంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బోధన్ డీఐఓఎస్ శ్రీ ఏ. దత్తు, బోధన్ తహశీల్దార్ శ్రీ పీ. విఠల్, లైసెన్స్ సర్వేయర్ రాజేశ్వర్, సంబంధిత భూమి ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం నిర్వహణ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** వర్ష కాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 46, 47వ వార్డు పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బీసీ హాస్టల్, గడి వాటర్ ట్యాంక్ వెనుక ఉచిత హెల్త్ క్యాంపు డాక్టర్ చందన ప్రియ ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి మెడికల్ హెల్త్ క్యాంపు లో స్థానిక 46,47వ వార్డు కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న – లక్ష్మినారాయణ మెడికల్ చెకప్ చేసుకొని మెడికల్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు.ఇట్టి హెల్త్ క్యాంపులో 46,47వ వార్డు ప్రజలందరికీ అవసరమైన మందులు ఇచ్చారు.హెల్త్ క్యాంపు కార్యక్రమంలో బీమ్, సూపర్ వైజర్ శ్యామల, ఏఎన్ఎం సావిత,ఆశా వర్కర్ జాస్మీతా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం: మేడపాటి ప్రకాష్ రెడ్డి.





**ఎడపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** గ్రామాల సమగ్ర అభివృద్ధికి పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు కీలకంగా మారాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయం వద్ద పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ మంజూరు చేసిన రూ.4.50 లక్షల నిధులతో నిర్మించనున్న రేకుల షెడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ రూ.70 లక్షల నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం మహాలక్ష్మి ఆలయం వద్ద నిర్మిస్తున్న రేకుల షెడ్డు ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, భాజపా మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మల్లెపూల శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, గోపాల్ తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు బియ్యం సకాలంలో అందాలి

ఇందల్వాయి తహశీల్దార్ బాలయ్య
రేషన్ బియ్యం పక్కదారి పడితే చర్యలు తప్పవు: తహసీల్దార్ హెచ్చరిక
ఇందల్వాయిలో రేషన్ డీలర్లతో తహశీల్దార్ సమీక్ష.. ఇకేవైసీ ని వేగవంతం చేయాలని ఆదేశం
రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా లబ్ధిదారులకు అందించాలి



**ఇందల్వాయి, ఆగస్టు 07, ( ప్రజా జ్యోతి ):** లబ్ధిదారులకు కేటాయించిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించకుండా సకాలంలో అందజేయాలని ఇందల్వాయి మండల తహశీల్దార్ జీ. బాలయ్య రేషన్ డీలర్లను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని చౌక ధరల దుకాణాల (రేషన్ డీలర్ల) సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జి.బాలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి వచ్చినందున, పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన లబ్ధిదారులకు వేగంగా అందించాలని సూచించారు. రేషన్ కార్డుదారుల ఈ కేవైసీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే, రేషన్ కార్డుల్లో పేర్లు ఉండి ఇటీవల చనిపోయిన వారి వివరాలను సేకరించి, తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని డీలర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్, మండల రేషన్ డీలర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రాజకీయాలు మానండి... పేదల సంక్షేమంపై చిత్తశుద్ధితో మాట్లాడండి -- కాంగ్రెస్ పార్టీ**



**బాల్కొండ,(ప్రజాజ్యోతి) ఆగస్టు 07** బాల్కొండ మండల కేంద్రంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వద్ద కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు చేయడం బాధాకరం. పదేళ్లపాటు అధికారంలో ఉండి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన మీరు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎందుకు అందించలేకపోయారో ముందుగా ప్రజలకు చెప్పాలి. అసంపూర్తిగా మిగిలిన ఇళ్లకు సమాధానం చెప్పకుండా నేడు విమర్శలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. బాల్కొండ నియోజకవర్గంలోనే మొదటి విడతలో దాదాపు 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం ఇందుకు నిదర్శనం.అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. పేదల ఇళ్ల అంశాన్ని రాజకీయ ప్రచారం కోసం ఉపయోగించడం మానేసి, ప్రజల ప్రయోజనాల కోసం సహకరించండి. నిజంగా పేదలపై చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలి కానీ అబద్ధపు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురి చేయకూడదు. బాల్కొండ ప్రజలు నిజాలను గమనిస్తున్నారు. మాటలతో కాదు... చేతలతో పనిచేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం. పేదలకు ఇల్లు అందించడమే మా లక్ష్యం, దానిపై రాజకీయాలు చేయడం కాదు.

## పీహెచ్‌సీ రామారెడ్డిలో నర్సింగ్ రజితకు ఘన సన్మానం



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** పీహెచ్‌సీ రామారెడ్డి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నర్సింగ్ సిస్టర్ రజిత కి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ఎం. సురేష్ మాట్లాడుతూ, రజిత పీహెచ్‌సీ రామారెడ్డిలో పనిచేసిన కాలంలో రోగుల పట్ల ఎంతో ఆప్యాయత, సహనం, సేవాభావంతో విధులు నిర్వహించారని కొనియాడారు. రోగులను ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఆహ్వానిస్తూ, మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించడంలో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ప్రతి బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తూ, సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగి, కష్టపడి పనిచేసే నర్సింగ్ ఆఫీసర్‌గా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు, విపత్తులు మరియు అత్యధిక పనిభారం ఉన్న సందర్భాల్లో కూడా ఎంతో నిబద్ధతతో సేవలందించి, రోగుల ఆరోగ్య పరిరక్షణలో విశేష కృషి చేశారని డా. సురేష్ ప్రశంసించారు. అనంతరం ఇటీవల మెదక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రెగ్యులర్ నర్సింగ్ ఆఫీసర్‌గా నియామకం పొందిన రజిత కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ రామారెడ్డి సిబ్బంది అందరూ రజిత కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని, మరెన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ రామారెడ్డి వైద్యులు డా సురేష్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, వైస్ చైర్మెన్ పశు పతి, ఏఎంసి డైరెక్టర్ రాహుఫ్, కాంగ్రెస్ పార్టీ జైంట్ సెక్రటరీ రంగు రవీందర్ గౌడ్, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొని రజిత కి అభినందనలు తెలిపారు.

## నషాముక్తుభారత్ కార్యక్రమం



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 07 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం వారి సౌజన్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డిలో 2026,10 కోట్ల నషాముక్తుభారత్ కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రతినిధులు మీనాక్షి అనిల్ కుమార్ సమతా స్పందన మరియు కళాశాల అధ్యాపక బృందము ఫణి కుమార్ సంతోష్ రెడ్డి వెంకట్ నాయక్ వేణు ఆసియా బేగం నాగేశ్వరయ్య యోగిత పద్మ సరిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వ్యసనాలైనటువంటి డ్రగ్స్ సిగరెట్టు గుట్కా మద్యపానం మరియు సెల్ఫోన్ వంటి వాటికి దూరంగా ఉండాలని యువత భవిష్యత్తు గురించి ఆలోచించి వికసితు భారతం లో భాగంగా ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని సూచించారు మరియు జిల్లా నోడల్ అధికారి విద్యార్థులను ఉద్దేశించి ఉన్నత చదువులు చదవాలని కష్టపడితే తాము అనుకున్న విధంగా ఉన్నత స్థానాలలో స్థిరపడవచ్చు అని తెలియజేశారు. మరియు మీనాక్షి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా యువత మంచి సంకల్పంతో ముందుకు వెళ్లాలని తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల బాధ్యతతో గౌరవంతో ఎదగాలని తద్వారా మన దేశము ప్రపంచంలోనే శ్రేష్ట భారతి గా నిలబడుతుందని తెలియజేశారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**-- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే**

**-- మదన్ మోహన్ రావు**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శుక్రవారం వారి నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గానికి అత్యంత కీలకమైన పలు అభివృద్ధి పనులకు పరిపాలనా ఆమోదం, నిధుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులకు వెంటనే పరిపాలన, ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణంలో నూతన ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ--ఉప్పల్వాయి ప్రధాన రహదారి పై సర్వాపూర్--మొండిసడక్ మధ్య హై లెవల్ బ్రిడ్జి, అలాగే, గాంధారి--తిమ్మాపూర్ మధ్య హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ రెండు వంతెనలు నిర్మితమైతే వర్షాకాలంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయి, రాకపోకలు సులభతరం అవుతాయని వివరించారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా గాంధారి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే, లింగంపేట, సదాశివనగర్, రామారెడ్డి, గాంధారి మండలాల్లోని ఎంఆర్వో, ఎంపీడీవో కార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నందున, ఆయా మండలాల్లో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఆమోదం, నిధుల మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ సమర్పించిన అన్ని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని పనులకు నిధులు విడుదల చేసి, దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు ఫర్టిలైజర్ ఆప్‌పై అవగాహన సదస్సు

**-- ఏఈఓ రాకేష్ మినుకుల**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గిద్ద గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ మీద వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల అవగాహన కల్పించడం జరిగింది.?సదస్సులో చర్చించిన మరియు అవగాహన కల్పించిన

**ప్రధాన అంశాలు.....!**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఎరువుల బుకింగ్ యాప్ రైతులు ఎరువులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా బుక్ చేసుకోవడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త మొబైల్ యాప్ పనితీరు మరియు వినియోగ విధానం పై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం జరిగింది.

**ఫాం పాండ్ నిర్మాణం..!**

వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించడంలో ఫాం పాండ్స్ పాత్ర మరియు ఏ విధంగా తవ్వుకోవాలి మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.

**ఆయిల్ పామ్ సాగు...!**

రైతులు ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడే ఆయిల్ పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రభుత్వ పథకాలను మరియు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో మెరుగైన లాభాలు సాధించాలని రైతులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు , కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రైతులు లింబయ్య, రాజయ్య , శాదుల్ల, లింబారెడ్డి, గంగాధర్ , లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు

**-- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ పట్టణం నుండి తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అభివృద్ధి పనుల నిమిత్తం వెళుతుండగా, మార్గమధ్యంలో కిష్టాపూర్ గ్రామ బస్టాండ్ వద్ద సుమారు 20 మంది విద్యార్థులు బస్సు కోసం వేచి ఉండడం గమనించారు. వెంటనే వాహనాన్ని ఆపి విద్యార్థులను ప్రశ్నించగా, బస్సులు సమయానికి రాకపోవడంతో ముందుగా బాన్సువాడకు వెళ్లి అక్కడి నుండి మరో బస్సులో ఎస్ ఆర్ ఎన్ కే డిగ్రీ కళాశాలకు చేరుకోవాల్సి వస్తోందని, దీంతో సమయానికి కాలేజీకి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. విద్యార్థుల సమస్యను గమనించిన పోచారం వెంటనే బాన్సువాడ డిపో మేనేజర్ రవికుమార్ తో ఫోన్‌లో మాట్లాడి, బాన్సువాడ నుండి ఎస్ ఆర్ ఎన్ కే డిగ్రీ కళాశాల వరకు బీర్కూర్, కిష్టాపూర్, తిమ్మాపూర్, బొమ్మందేవ్‌పల్లి చౌరస్తా మార్గంగా ఉదయం ప్రత్యేక బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
అదేవిధంగా, విద్యార్థినులు సమయానికి కాలేజీలకు చేరుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని, ముఖ్యంగా ఆడబిడ్డల భద్రత దృష్ట్యా ప్రయాణ సౌకర్యం అత్యంత అవసరమని పేర్కొంటూ, ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేకంగా బస్సు సర్వీసులు నడపాలని సూచించారు.
తమ సమస్యపై వెంటనే స్పందించి తక్షణ పరిష్కారం చూపిన పోచారం శ్రీనివాసరెడ్డికి విద్యార్థినులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం



**నిజాంసాగర్ ఆగస్టు 7 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ లక్ష్మీ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన తొలి అరగంటలోపే తల్లిపాలు పట్టించడం వల్ల శిశువుకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఎలాంటి ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వాల్సిన అవసరం లేదని వివరించారు. గర్భిణీలు గర్భధారణ సమయంలో తప్పనిసరిగా సమతుల్య, పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి కుటుంబం అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ ఖాజా, ఉపసర్పంచ్ మల్లయ్య, యూత్ ప్రెసిడెంట్ అభిషేక్, గర్భిణీలు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.

## వివిధ రకాల శాఖలతో సమీక్ష సమావేశం

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 15 న ముఖ్యమంత్రి చేతులమీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, పంట మార్పిడి విధానాల ద్వారా రైతులు నష్టపోకుండా ఉంటారు. అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా వినియోగించుకోవాలి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయం, తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీసీ లో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 15 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారని అన్నారు. అందుబాటులో ప్రాజెక్టుల్లో ఉన్న నీటికి అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా తగిన ప్రణాళికలు పాటించాలని అన్నారు. తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాల వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా ప్రోత్సహించాలన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంటల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉన్న నీటి వివరాలు తెలిపేందుకు గ్రామీణ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అవ్వాలన్నారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించి జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని చెప్పారు. పంటల సాగు, వర్షపాతం, తదితర అంశాలు సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. వీసీ అనంతరం మాట్లాడుతూ, వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ వీసీలో డి ఎఫ్ ఓ నీరజ్, అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యన్ వై గిరి, డిఆర్ఓ పాండు, సీఈఓ చందర్. డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఈఓ మల్లికార్జున్, వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో భక్తిరసం.. విద్యార్థుల సందడి






**నిజాంసాగర్ ఆగస్టు 7 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ఆదర్శంగా పాఠశాల మరియు కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో భాగమైన బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు పోతరాజుల వేషధారణలో ఉత్సాహభరిత విన్యాసాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి భక్తి, సంస్కృతి, ఆనందోత్సాహాల నడుమ వేడుకలను ఘనంగా జరుపుకోవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కార్తిక సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ సాయిబాబా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యే మహాదానం...

**క్యాసంపల్లి తండా విద్యార్థులకు ఉచితంగా 460 వర్క్‌బుక్స్, డ్రాయింగ్ నోట్స్ పంపిణీ**

**స్థానిక దాత భూక్య రాజు ఆర్థిక సహకారం**

**గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా విద్యా సామగ్రి పంపిణీ**



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సమాజంలోని దాతలు ముందుకు రావడం అభినందనీయమని మరోసారి క్యాసంపల్లి తండా గ్రామం నిరూపించింది. కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజల మధ్య ఎంతో ఉత్సాహభరితంగా సాగింది.

గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక దాత భూక్య రాజు ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన ఇంగ్లీష్, తెలుగు వర్క్‌బుక్స్, డ్రాయింగ్ నోట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు చదువుతున్న మొత్తం 120 మంది విద్యార్థులకు సుమారు 460 వర్క్‌బుక్స్, డ్రాయింగ్ బుక్స్, నోట్స్‌ను తరగతుల అవసరాలకు అనుగుణంగా అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉంటే వారి చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. దాత భూక్య రాజు మాట్లాడుతూ, గ్రామంలోని పిల్లలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యే మనిషికి నిజమైన ఆస్తి అని, విద్య ద్వారానే సమాజంలో గౌరవప్రదమైన స్థానం లభిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతే సిద్ధారం రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వర్క్‌బుక్స్, డ్రాయింగ్ నోట్స్ అందించడం వల్ల వారి అభ్యాస సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శర్మకు, ఉదారంగా ఆర్థిక సహాయం అందించిన దాత భూక్య రాజుకు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి సమయానికి అందితే వారి ప్రతిభ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనిస్తే విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు కొత్త వర్క్‌బుక్స్, డ్రాయింగ్ నోట్స్ అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. తమ చదువుకు అవసరమైన పుస్తకాలను ఉచితంగా అందించిన దాతకు, కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామంలో విద్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోతే సిద్ధారం రెడ్డి, ఉపాధ్యాయులు సింహాద్రి, రామారావు, గోపాల్ శర్మ, యాస్మిన్ ఖాన్, సన్యాసి నాయుడు, వార్డు సభ్యులు శర్మాన్, మంగ్యా, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల చదువుకు చేయూతనిచ్చే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో విద్య పట్ల ఉన్న చైతన్యాన్ని ప్రతిబింబించిందని పలువురు అభిప్రాయపడ్డారు. సమాజంలోని దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా మారుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# రాఘవపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల వద్ద ముగ్గుల సందడి





**అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ**

**కామారెడ్డి టౌన్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో శుక్రవారం సామాజిక చైతన్యం, మహిళల భాగస్వామ్యం, మాతా--శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రతీకగా రెండు ముఖ్యమైన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఒకవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల పథకంలో నిర్మించిన ఇండ్ల వద్ద మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని సృష్టించగా, మరోవైపు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు.

ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్వహించిన ముగ్గుల కార్యక్రమంలో గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అందమైన రంగవల్లులు వేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన గృహాలను అందించాలనే సంకల్పంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల పథకాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కొత్త ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను శుభ్రంగా నిర్వహించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు.

అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శిశువులకు జననం జరిగిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమని వివరించారు. మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారని, అనారోగ్య సమస్యలు తగ్గుతాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలలో లభించే పోషక విలువలు శిశువుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని, ఆ తర్వాత కూడా రెండేళ్ల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, చిన్నారులకు పూర్తిస్థాయి టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై సూపర్వైజర్ పద్మజ విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామంలోని తల్లులు, మహిళలు కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యానికి సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల్ నరేష్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడం గ్రామపంచాయతీ బాధ్యత అని అన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అత్యంత ముఖ్యమని, తల్లిపాలపై అపోహలను విడనాడి వైద్య నిపుణులు, అంగన్‌వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను పరిశుభ్రంగా ఉంచి ఆదర్శ గ్రామంగా రాఘవపూర్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవీలత, ఉప సర్పంచ్ నరేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, గ్రామ పెద్దలు, యువత, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ సేవాదళ్ కామారెడ్డి మండల అధ్యక్షుడిగా ఇస్రోజీవాడి యువకుడు




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 7 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన యువ నాయకుడు చేటుకూరి ప్రణీత్ కుమార్ కాంగ్రెస్ సేవాదళ్ కామారెడ్డి మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారు, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్ గారి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ యువతలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ప్రణీత్ కుమార్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ, సేవాదళ్ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నియామకంపై స్పందించిన చేటుకూరి ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారికి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తూ, మండలంలోని ప్రతి గ్రామంలో సేవాదళ్‌ను బలోపేతం చేయడంతో పాటు యువతను కాంగ్రెస్ సిద్ధాంతాల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు, అభిమానులు చేటుకూరి ప్రణీత్ కుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నియామకంతో కామారెడ్డి మండలంలో సేవాదళ్ కార్యకలాపాలకు మరింత ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అచ్చంపేట పాఠశాలకు స్పోర్ట్స్ యూనిఫాంలు, బెంచీల విరాళం.. విద్యార్థుల్లో ఉత్సాహం



**నిజాంసాగర్ ఆగస్టు 7 ప్రజాజ్యోతి :** నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్పోర్ట్స్ యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. "మన కోసం మనం" సేవా సమితి వ్యవస్థాపకులు పట్లోల కిషోర్ కుమార్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లను విరాళంగా అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ, సేవాభావంతో ముందుకొచ్చిన కిషోర్ కుమార్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకృష్ణ, ఎంఈవో వై. తిరుపతి రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, ఎస్ఐ శివకుమార్, సర్పంచ్ లక్ష్మయ్య, హెచ్ఎం డి. లాల్ సింగ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా రోటరీ క్లబ్ అందించిన 30 డ్యూయల్ డెస్క్ బెంచీలను ఆర్డీవో పరిశీలించి, క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## నూతన సొసైటీ సెక్రెటరీకి ఘన సన్మానం.. రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించిన సర్పంచ్



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 7:** బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) నూతన సెక్రెటరీగా నియమితులైన గాండ్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జాకిర్‌లను బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, గ్రామ రైతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మతేజ మాట్లాడుతూ, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించాలని నూతన సెక్రెటరీకి సూచించారు. ప్రతి రైతుకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోగుపాండు, వార్డు సభ్యులు నవీన్, సింగని అశోక్, కృష్ణారెడ్డి, ఓంకార్, బీరుగొండ, వడ్ల బసవరాజ్, ప్రసాద్, గంగాధర్, లక్ష్మణ్, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మంగ్లూర్‌లో గ్రామ సభ.. అభివృద్ధి పనులపై విస్తృత చర్చ



**నిజాంసాగర్ ఆగస్టు 7 ప్రజాజ్యోతి** నిజాంసాగర్ మండలం మంగ్లూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ నర్మల రాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సభలో విస్తృతంగా చర్చించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై గ్రామస్తుల అభిప్రాయాలను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు.

గ్రామస్తులు తమ సమస్యలను సభలో వివరించగా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి చర్యలు చేపడతామని సర్పంచ్ నర్మల రాజు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ, ఉప సర్పంచ్ కిష్టరెడ్డి, మాజీ సర్పంచ్ సావిత్రి లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై బీర్కూర్ పూర్వ విద్యార్థులు.. ఆత్మీయ సమ్మేళనంలో భావోద్వేగ క్షణాలు

**1982--83 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రుల కలయిక -- పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న సహాధ్యాయులు**



**బీర్కూర్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** దాదాపు 40 ఏళ్ల క్రితం బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న 1982--83 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిజామాబాద్ నగరంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న మిత్రులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన సహాధ్యాయులు ఈ సమ్మేళనం ద్వారా మరోసారి కలుసుకుని పాఠశాల రోజుల మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, స్వామి, నాగరాజు తదితరులు ముఖ్యపాత్ర పోషించారు. ఆటపాటలు, సరదా సంభాషణలు, పాటలు, నవ్వులతో కార్యక్రమం సందడిగా సాగింది. స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ సమ్మేళనం వేదికగా నిలిచింది.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఇలాంటి ఆత్మీయ సమావేశాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని, పరస్పర సహకారం, స్నేహబంధాన్ని నిరంతరం కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఈ సమ్మేళనం అందరికీ చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది.

# కార్యాచరణ ఆధారిత బోధనతో చిన్నారుల సమగ్ర వికాసం సాధ్యం

జిల్లా స్థాయి ప్రీ-ప్రైమరీ నాలుగో రోజు శిక్షణను సందర్శించిన సదాశివనగర్ ఎంఈవో యోసెఫ్

డీఆర్‌పీల సేవలను అభినందించి సన్మానం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం నాలుగో రోజుకు చేరుకుంది. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఈ శిక్షణను శుక్రవారం సదాశివనగర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) యోసెఫ్ సందర్శించి శిక్షణా విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొంటూ నిర్వహిస్తున్న బోధనా కార్యక్రమాలను చూసి హర్షం వ్యక్తం చేశారు.

శిక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎంఈవో, చిన్నారుల అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చే విధంగా రూపొందించిన కార్యకలాపాలను అభినందించారు. సంప్రదాయ బోధనా విధానాల కంటే కార్యాచరణ ఆధారిత బోధన (ఆక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ) ద్వారా పిల్లలు వేగంగా నేర్చుకోవడంతో పాటు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రీ-ప్రైమరీ దశలో పిల్లలకు అందించే విద్యే వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది అవుతుందని అన్నారు. అందుకే ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, సమూహ కార్యక్రమాల ద్వారా అభ్యాసాన్ని ఆసక్తికరంగా మార్చాలని తెలిపారు.

శిక్షణలో నిర్వహిస్తున్న అసెంబ్లీ టైమ్, సర్కిల్ టైమ్, స్టోరీ టైమ్, ప్లే టైమ్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, భాషా వికాసం, సంఖ్యా అవగాహన, సామాజిక నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ, పరిశుభ్రత అలవాట్లు వంటి అంశాలు చిన్నారుల సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.

పిల్లలలో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎంఈవో పేర్కొన్నారు. ప్రతి చిన్నారిని ప్రేమతో, సహనంతో ప్రోత్సహిస్తూ వారి సహజ ప్రతిభను వెలికితీయాలని, పాఠశాల వాతావరణాన్ని పిల్లలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న వినూత్న పద్ధతులను తరగతి గదుల్లో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

శిక్షణను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జిల్లా రిసోర్స్ పర్సన్లు (డీఆర్‌పీలు) హరి ప్రసాద్, రజనీ, రంజిత, రంజిత్ రెడ్డి, నవీన్ సేవలను ఎంఈవో ప్రత్యేకంగా కొనియాడారు. ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణ అందించి ప్రీ-ప్రైమరీ విద్యను మరింత బలోపేతం చేయడంలో వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

అదే వేదికపై తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డిలో విద్యార్థులందరికీ ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. నోటు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సదాశివనగర్ ఎంఈవో యోసెఫ్, జిల్లా రిసోర్స్ పర్సన్లు హరి ప్రసాద్, రజనీ, రంజిత, రంజిత్ రెడ్డి, నవీన్, శిక్షణలో పాల్గొన్న ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ..

పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌లో శుక్రవారం బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి బోనాలను సమర్పించగా, పాఠశాల ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, సకాలంలో వర్షాలు, సమృద్ధిగా పంటలు పండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, విద్యార్థులందరూ విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో పోతరాజుల సంప్రదాయ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోత, జానపద కళారూపాలు, సంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, సంప్రదాయ వేషధారణలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు గంగారెడ్డి, సంచాలన సమితి అధ్యక్షులు బొడ్డు శంకర్, పాఠశాల కమిటీ సభ్యులు ప్రతాప్ గౌడ్, ఎస్.ఎన్. చారి, రాజేందర్ గౌడ్, నారా గౌడ్, పాఠశాల ప్రధానాచార్యులు నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపాల్ నాగేష్, ఆచార్య బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ బోనాల వేడుకలు పాఠశాలలో భక్తి, సంస్కృతి, ఆనందోత్సాహాల నడుమ ఘన విజయవంతమయ్యాయి.

## కామారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా గూడెం శ్రీనివాస్ రెడ్డి నియామకం

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా గూడెం శ్రీనివాస్ రెడ్డి నియమితులైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం రైతు సంక్షేమానికి, సహకార రంగ బలోపేతానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, గూడెం శ్రీనివాస్ రెడ్డి పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత రైతుల సమస్యలు, సహకార సంఘాల అభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతానికి ఆయన కృషి మరింత ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతతో పనిచేసి పీఏసీఎస్‌ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతారని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని గూడెం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన సంకల్పాన్ని కొనియాడారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకార రంగానికి అంకితభావంతో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ గూడెం శ్రీనివాస్ రెడ్డికి అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గూడెం శ్రీనివాస్ రెడ్డి నియామకంతో కామారెడ్డి ప్రాంత రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయని, సహకార సంఘం కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు గూడెం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జుక్కల్ ఎమ్మెల్యే కుమార్తె వివాహానికి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు ఆహ్వానం

డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

మర్యాదపూర్వకంగా వివాహ ఆహ్వాన పత్రిక అందజేత




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ మహోత్సవానికి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్‌ను కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ వేడుక కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరగనున్నందున ఆ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఎస్పీ రాజేష్ చంద్రను కోరారు. ఆహ్వానాన్ని ఆత్మీయంగా అందజేస్తూ వివాహ వేడుకకు హాజరుకావాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఆహ్వానాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్పందిస్తూ, ఆహ్వానం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో నిండిన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుక విజయవంతంగా జరగాలని అభిలషించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రముఖులు పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. మర్యాదపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీ ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకాడ మోటార్ దగ్ధం..

కొత్త మోటార్ బిగింపుతో గ్రామానికి తాగునీటి సరఫరా పునరుద్ధరణ




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గుండ్లకాడ తాగునీటి మోటార్ కాలిపోవడంతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామానికి మళ్లీ తాగునీటి సరఫరా సక్రమంగా ప్రారంభమైంది. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసర చర్యలు చేపట్టి కొత్త మోటార్‌ను అమర్చడం పట్ల గ్రామస్తులు సర్పంచ్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, పాల్గొని కొత్త మోటార్ బిగింపు పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు గ్రామ పంచాయతీ తీసుకున్న చొరవను పలువురు అభినందించారు.

## ప్రహరీ గోడ కోసం ఎంపిడిఓ వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



**గాంధారి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి )** పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని తిప్పారం తండా గ్రామస్థులు కోరారు. ఈ మేరకు శుక్రవారం గాంధారి ఎంపీడీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. తిప్పారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు రోడ్డుకు సమీపంలో ఉండటంతో విద్యార్థులు ఖాళీ సమయంలో రోడ్డుపైకి వెళ్లే పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు.పాఠశాల ప్రాంగణంలోని వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేయాలని, అవసరం లేని చెట్లు, ముళ్లపొదలను తొలగించాలని కోరారు. పాఠశాల బయట ఉన్న ఆట వస్తువులు, మొక్కలు, ఇతర సామగ్రికి రక్షణ లేకపోవడంతో అవి దెబ్బతినే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, పాఠశాల ఆస్తుల పరిరక్షణకు ప్రహరీ గోడ తప్పనిసరిగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ప్రహరీ గోడ నిర్మాణంతో విద్యార్థులకు భద్రత కల్పించడంతో పాటు పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణను సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తే విద్యార్థుల నమోదు సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవోను కోరారు.ఈ కార్యక్రమంలో తిప్పారం తండా సర్పంచ్ గంగారాం నాయక్, ఉపసర్పంచ్ గోపాల్, మంజ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారి తనిఖీలు

### స్టాక్ రిజిస్టర్ల పరిశీలన.. డీలర్లకు కీలక సూచనలు

**గాంధారి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంతో పాటు పోతంగల్ కలాన్ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయశాఖ అధికారి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాజలింగం ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన వివరాలు, వాస్తవ నిల్వలను పరిశీలించి ధ్రువీకరించారు.ఎరువుల విక్రయాలకు సంబంధించిన వివరాలను నమోదు చేసే ప్రత్యేక యాప్ వినియోగంపై డీలర్లకు అధికారులు అవగాహన కల్పించారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పక పాటించాలని, స్టాక్, విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీలర్లకు స్పష్టం చేశారు. తనిఖీల సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయాలు, రికార్డుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలను ఆయన జారీ చేశారు.





# ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనకు పోలీస్ శాఖ చర్యలు

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యల పరిష్కారంలో వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ కీలక చర్యలు చేపడుతోంది. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి స్వీకరించే ప్రతి పిటిషన్‌పై తక్షణమే స్పందించాలని, ఎలాంటి జాప్యం లేకుండా వాటిని లో నమోదు చేసి(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ ఒనెట్ వర్క్ ఒ సిస్టమ్ )పిటిషన్‌దారులకు వెంటనే రశీదు అందించాలని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఎస్పీ శ్రీ కె. నరసింహారెడ్డి సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మొదటి అనుభవం రిసెప్షన్ వర్టికల్ నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. కాబట్టి రిసెప్షన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజలతో ఎంతో ఓర్పుతో, మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు.

ప్రజల నుంచి అందే పిటిషన్లను కేవలం స్వీకరించడం మాత్రమే కాకుండా, వాటిని వెంటనే సి సి టి ఎన్ ఎస్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రతి పిటిషన్‌కు సంబంధించిన వివరాలు నమోదు చేసి, ఫిర్యాదుదారుడికి రశీదు అందించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.

**పిటిషన్లు పెండింగ్‌లో ఉంచొద్దు**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏ పిటిషన్‌ను కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు పరిశీలించి చట్టపరమైన పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజల భద్రత, న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ఈ విషయంలో ప్రతి పోలీస్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్లలో సేవల నాణ్యత పెంచడం, ప్రజలకు సులభంగా పోలీస్ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**సైబర్ నేరాల బాధితులకు ప్రత్యేక సహాయం**

ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో బాధితులు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను వెంటనే స్వీకరించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు అవసరమైన సాంకేతిక సహాయం, సరైన మార్గదర్శకత్వం అందించాలని సిబ్బందికి తెలిపారు.

సైబర్ మోసాల కేసుల్లో ఆలస్యం వల్ల నష్టం పెరిగే అవకాశం ఉన్నందున బాధితుల ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని సంబంధిత విభాగాలకు సమాచారం అందించాలని సూచించారు.

**ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలం**

ప్రజలకు అందించే సేవల్లో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం ప్రధాన అంశాలని అధికారులు పేర్కొన్నారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా ప్రతి ఒక్కరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సంతోష్ కుమార్, అలాగే కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడు

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. అందుకే అందరి దృష్టి వారిపై ఉంది. మరోవైపు జనసేన సైతం అభ్యర్థులను బరిలో దించి కీలక స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. మొన్నటి సార్వత్రిక ఎన్నికలతో పాటు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయలేదు. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముందుగా తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి భర్తీ చేసి.. బలోపేతంపై ఫుల్ ఫోకస్ పెట్టాలన్నది ఆలోచనగా తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బరిలో దిగలేదు. కానీ ఆ పార్టీ సానుభూతిపరులు కొన్నిచోట్ల పోటీ చేసి విజయం అందుకున్నారు. అయితే ఎందుకో తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అక్కడ అన్ని రాజకీయ పార్టీలు టిడిపి వైపు ఆశగా ఎదురు చూసేవి. కానీ తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమా అని టిడిపి విషయంలో జరిగిన విష ప్రచారం కూడా ఎక్కువ. టిడిపి పోటీ చేసిన ప్రతిసారి కెసిఆర్ చంద్రబాబును బూచిగా చూపి లాభపడ్డారు. దీనిని గ్రహించిన చంద్రబాబు 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. అప్పుడు భారత రాష్ట్ర సమితి



ఓడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో.. మళ్లీ బీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే చంద్రబాబు పై ఉన్న వ్యతిరేక ప్రచారాన్ని కెసిఆర్ అంతకు ముందు క్యాష్ చేసుకున్నారన్నమాట. తెలంగాణలో సెంటిమెంట్ అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. ప్రస్తుతం అభివృద్ధి అజెండాను తెలంగాణ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందుకే టిడిపి బలోపేతానికి ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో పార్టీని యాక్టివ్ చేస్తే చాలా మంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పార్టీలో పని చేసేందుకు ముందుకు వచ్చారు. మీరే కాదు పదుల సంఖ్యలో నాయకులు తిరిగి టిడిపిలోకి క్యూ కట్టే అవకాశం ఉంది. చాలామంది చంద్రబాబుకు స్వచ్ఛందంగా టచ్ లోకి వస్తున్నారని కూడా తెలుస్తోంది. తెలంగాణ టిడిపి బాధ్యతలు తీసుకునేందుకు చాలా మంది నేతలు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని విభేదిస్తూ బయటకు వచ్చారు కవిత. ఆమె సైతం టిడిపిలో పనిచేసేందుకు అప్పట్లో ముందుకు వచ్చారని ప్రచారం సాగింది. అయితే నందమూరి కుటుంబం నుంచి మహిళా నేతగా ఉన్న హరికృష్ణ కుమార్తె సుహాసిని సైతం ప్రస్తుతం ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. మరోవైపు నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి సైతం బాధ్యతలు అప్పగిస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిసి వర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ సైతం పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్నారు. అయితే ముందుగా బలమైన నేతలను చేర్చుకొని తర్వాత అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తారని టిడిపిలో ఒక ప్రచారం ఉంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

# టెక్నో, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ పేర్లపై విద్యశాఖ నిఘా

**హైదరాబాద్ :** మీరుండే ఏరియాలోనో, ఊర్లోనో ఉండే ప్రైవేటు స్కూల్స్ పేర్లను ఎప్పుడైనా గమనించారా..? కచ్చితంగా ప్రైవేట్ స్కూల్ పేర్లలో ఇంటర్నేషనల్, టెక్నో, ఒలింపియాడ్, టాలెంట్ వంటి పదాలు కనిపిస్తాయి. అయితే అటువంటి పదాలను స్కూల్ నేమ్ బోర్డులో వాడొద్దనే రూల్ ఉందనే విషయం తెలుసా..? అటువంటి పేర్లు ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2009లో జారీ చేసిన జీవో నెం.91 స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. చాలా జిల్లాల్లో ఇప్పటికీ వందలాది పాఠశాలలు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వం నిషేధించిన ఈ పేర్లను కొనసాగిస్తూ కొన్ని విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల విద్యాశాఖ అధికారిక డేటాబేస్ ఆధారంగా నిర్వహించిన విశ్లేషణ ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని మొత్తం 3,697 పాఠశాలల్లో కనీసం 601 స్కూల్స్ అంటే దాదాపు 16.3 శాతం విద్యాసంస్థలు, నిషేధిత పదాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పదాలను తమ పేర్లలో కొనసాగిస్తున్నాయని తేలింది. వీటిలో అత్యధికంగా మోడల్ అనే పదం 210 పాఠశాలల పేర్లలో ఉండగా.. టాలెంట్ 73, ఇంటర్నేషనల్ 72 పాఠశాలల పేర్లలో కనిపించింది. అదనంగా కాన్సెప్ట్, ఎక్సలెన్స్, బ్రిలియంట్, క్రియేటివ్ వంటి పదాలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు. 2009లో జారీ చేసిన జీవో-91 ప్రకారం.. ఇటువంటి పేర్లు పాఠశాలలు పెట్టుకుంటే ఇతర సంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తున్నాయనే తప్పుడు అభిప్రాయాన్ని తల్లిదండ్రుల్లో కలిగిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ పేర్లను ఆధారంగా చేసుకుని అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉందన్న కారణంతో ఈ నిబంధన తీసుకొచ్చారు. అయినప్పటికీ దాదాపు 17 సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తర్వుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావేత్తలు ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరహా పేర్లు విద్యా నాణ్యతకు కొలమానం కావని, కేవలం తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలేనని మాజీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతా సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుత



పరిస్థితుల్లో విద్య కూడా ఒక వస్తువులా మారిపోయిందని, పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు విద్యాసంస్థలు బ్రాండింగ్ ద్వారా వినియోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శేఖర్ రావు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్, మోడల్, టెక్నో వంటి పదాలను చూసి చాలా మంది తల్లిదండ్రులు ఆ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తాయని భావిస్తున్నారని, కొందరు యాజమాన్యాలు ఈ అభిప్రాయాన్ని మార్కెటింగ్ సాధనంగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య స్పందిస్తూ.. రెండు సంవత్సరాల క్రితం నిబంధనలను ఉల్లంఘించిన పలు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్ని విద్యాసంస్థలు తమ పేర్లను మార్చుకున్నాయని..ప్రస్తుతం కొత్తగా గుర్తింపు కోసం వచ్చే పాఠశాలలకు నిషేధిత పదాలతో పేర్లకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాల పేర్లు తమ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంగీకరిస్తున్నారు. ఇంటర్నేషనల్, టెక్నో వంటి పదాలు కనిపిస్తే అక్కడ మెరుగైన పాఠ్యాంశాలు, ఆధునిక సౌకర్యాలు ఉంటాయని చాలామంది భావిస్తారని చెబుతున్నారు. మరోవైపు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రాజు మాత్రం కేంబ్రిడ్జ్ లేదా ఐబీ సిలబస్ బోధించే పాఠశాలలు ఇంటర్నేషనల్ అనే పదాన్ని ఉపయోగించడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. అయితే కేవలం పేరు ఆధారంగా కాకుండా పాఠశాల బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నాణ్యత, విద్యార్థుల ఫలితాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్ట్‌లకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి. అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు. రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కళ్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం. నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

## జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్

**న్యూఢిల్లీ :** అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి. అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది. గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది. అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది. మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.

## శాతవాహనలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

-ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

-ఆచార్య సతీష్ కుమార్

**కరీంనగర్ :** స్థానిక కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఎస్సి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసీ దినోత్సవ" వేడుకలు శుక్రవారం రోజున ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగాయి. సెల్ డైరెక్టర్, ఆర్ట్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి అధ్యక్షతన అమరవీరులు, గిరిజన పోరాట యోధులు కొమురం భీమ్, రాంజీ గోండ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, భాషలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపల్లి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో, సాంప్రదాయ విజ్ఞానాన్ని కాపాడటంలో ఆదివాసీల పాత్ర అమూల్యమైనదని, గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధనలు,నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక వికాసం సాధ్యమవుతుందని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ వెనుకబడిన, గిరిజన విద్యార్థుల సంక్షేమం మరియు అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విశిష్ట అతిథిగా డాక్టర్ డి. హరికాంత్ వైస్ ఛాన్సలర్ ఓఎస్డీ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో గిరిజన విద్యార్థుల పురోగతికి, వారి ఆచారాలు సంస్కృతి ని కాపాడి వారికి రాజ్యాంగబద్ధమైన అవకాశాలు కల్పించడానికి పరిపాలనాపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రత్యేక అతిథులు డాక్టర్ ఎస్. వి. శ్రీరంగ ప్రసాద్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిరిజన యువతలో వ్యాపార, ఆర్థిక స్వయం సమృద్ధి సాదించాలన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ మాట్లాడుతూ ఆదివాసీల జీవనశైలిలోని పర్యావరణ అనుకూల విధానాలను మనము తెలుసుకొని వాటిని గౌరవించాలని అన్నారు. అసిఫాబాద్ సిర్పూర్ డివిజన్లోని కొలం తెగ కళాకారుల గుస్సాడీ బృందం విశ్వవిద్యాలయానికి విచ్చేసి తమ సాంప్రదాయ నృత్యంతో విద్యార్థులకు వారి ఆచార వైభవాలను గురించి తెలియజేయడం ఈ కార్యక్రమంలో కోసమెరుపు. విశ్వవిద్యాలయాలలోని వివిధ విభాగాలలోని ఆదివాసి వివిధ తెగలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమంతము పరిచయం చేసుకొని తమ తెగ యొక్క ఆచారాలు వాటి వ్యవహారాలు వాటి సంస్కృతి సాంప్రదాయాల గురించి అందరు విద్యార్థులకు సభాముఖంగా వివరించారు.



# ‘బేబీ’ కాంబినేషన్ రిపీట్: ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యల ‘ఎపిక్’ రిలీజ్ డేట్ ఫిక్స్!

టాలీవుడ్ యువ హీరో ఆనంద్ దేవరకొండ, కథానాయిక వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్’. ‘బేబీ’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ విజయవంతమైన కాంబినేషన్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో సినిమాపై మొదటినుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సాయి సౌజన్య, నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ హిట్ వెబ్ సిరీస్ ’90స్ -- ఎ మిడిల్ క్లాస్ బయోపిక్’తో గుర్తింపు పొందిన ఆదిత్య హాసన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ ఒక కొత్త పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. అత్యంత అందమైన ప్రయాణాలు చాలా సాధారణ క్షణాలతోనే ప్రారంభమవుతాయి అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. అయితే విజయ్ దేవరకొండ నటించిన రణబాలి సినిమా కూడా సెప్టెంబర్‌లోనే విడుదల కాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఈ రెండు సినిమాలు ఒకేసారి విడుదల అయితే అన్నదమ్ములు తొలిసారి బాక్సాఫీస్ వద్ద పోటీపడబోతున్నారు. అయితే రష్మిక మందన్నాకు గాయం కావడంతో రణబాలి వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



# టాలీవుడ్‌లో రితికా నాయక్ హవా..

## ‘కొరియన్ కనకరాజు’ విజయంతో పెరిగిన క్రేజ్!

టాలీవుడ్ యంగ్ అండ్ బ్యూటీఫుల్ హీరోయిన్ రితికా నాయక్ ప్రస్తుతం టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘కొరియన్ కనకరాజు’ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ చిత్రంలో చైత్ర అనే మోడరన్ పాత్రలో కనిపించిన రితికా నాయక్ తన అద్భుతమైన అభినయంతో పాటు అందచందాలతో కుర్రకారును ఎంతగానో ఫిదా చేస్తున్నారు. తెరపై ఆమె లుక్స్, పెర్ఫార్మెన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే కెరీర్ ప్రారంభం నుండి వరుస విజయాలను సొంతం చేసుకుంటూ వస్తున్న ఈ అమ్మడు, టాలీవుడ్‌లో తిరుగులేని ‘గోల్డెన్ హ్యాండ్’ లేదా ‘లక్కీ ఛార్మ్’ అనే ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. అశోక వనములో అర్జున కల్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రితికా నాయక్, ఆ తర్వాత వచ్చిన చిత్రాలతోనూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరచుకున్నారు. ఏ పాత్రనైనా తన సహజమైన నటనతో రక్తికట్టించగల నటిగా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీకి, ఇప్పుడు టాలీవుడ్‌లో వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. సినిమాల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తూ, కథాబలమున్న పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న రితికా నాయక్ భవిష్యత్తులో మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్‌లతో టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు




# హాలీవుడ్ రేంజ్‌లో అల్లు అర్జున్ ‘రాకా’ ముంబైలోనే ఆ భారీ షెడ్యూల్!

అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘రాకా’ షూటింగ్ ప్రస్తుతం ముంబై కేంద్రంగా శరవేగంగా జరుగుతోంది. హాలీవుడ్ రేంజ్ టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ముంబైలోనే కొన్ని ప్రత్యేక సెట్లు వేసి కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇటీవల కుటుంబంతో కలిసి వెకేషన్‌కు వెళ్ళొచ్చిన అల్లు అర్జున్, హైదరాబాద్‌లో అభిమానులను కలిసిన తర్వాత తిరిగి ముంబై సెట్స్‌లో జాయిన్ అయ్యారు.

అయితే అసలు ప్లాన్ ప్రకారం ఈ చిత్రానికి సంబంధించి ఒక ముఖ్యమైన షెడ్యూల్ దుబాయ్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇరాన్-యుద్ధం కారణంగా భద్రతా కారణాల రీత్యా దుబాయ్ షెడ్యూల్‌ను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. దీంతో దర్శకుడు అట్లీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, దుబాయ్‌లో జరగాల్సిన షూటింగ్‌ను కూడా ముంబైలోనే భారీ సెట్లు నిర్మించి పూర్తి చేస్తున్నారు. వేర్వేరు లొకేషన్ల చుట్టూ తిరగకుండా, ఒకే ప్రాంతంలో ప్రత్యేక సెట్లు వేసి షూటింగ్‌ను శరవేగంగా ముగిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆమె తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను దాదాపుగా పూర్తి చేసుకున్నారు. దీపికా ప్రెగ్నెంట్ కావడంతో ఆమెకు సంబంధించిన పార్ట్‌ను అట్లీ ముందుగానే ప్లాన్ చేసి కంప్లీట్ చేశారు. మరోవైపు, ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ బాధ్యతలను ఒక ప్రముఖ హాలీవుడ్ స్టూడియో నిర్వహిస్తోంది. వారి సాంకేతిక అవసరాలకు తగినట్లుగా ముంబైలో ఒక భారీ సౌండ్ స్టేజ్‌ను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ భారీ సెట్లు, హాలీవుడ్ టెక్నీషియన్ల భాగస్వామ్యం, నటుల భారీ రెమ్యునరేషన్ల కారణంగా ‘రాకా’ బడ్జెట్ ఊహించిన దానికంటే ఎక్కువే అవుతోందని బాలీవుడ్ మీడియా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967